Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 22] AMARAVATI, THURSDAY, 23rd MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2023.

### L. A. Bill No. 22 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH STATE COMMISSION FOR SCHEDULED TRIBES ACT, 2019.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

2. In the Andhra Pradesh State Commission for Scheduled Tribes Act, 2019, in sub-section (1) of section 6, for the words "three years", the words "two years, extendable up to two years for one time only" shall be substituted and the words "and shall be eligible for re-appointment for a second term only" shall be omitted. Amendment of Section 6. ACT No.30 of 2020.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh State Commission for Scheduled Tribes constituted under the Andhra Pradesh State Commission for Scheduled Tribes Act, 2019 (Act No 30 of 2020) to safeguard the interests of the scheduled tribes in the state of Andhra Pradesh.

The existing Sub-section (1) of Section 6 of the Andhra Pradesh Commission for Scheduled Tribes Act, 2019, provides the chairman or the members shall hold office for tenure of three years from the date of assuming the office or until he/she attains the age of 65 years whichever is earlier.

There have been a number of representations from various ST Associations/leaders to reduce the tenure of the Commission and provide equal opportunity to more persons belonging to Scheduled Tribes from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the scheduled Tribes to be appointed as Chairman or the Members of the commission.

Accordingly, after careful examination, the Government have decided to amend the Andhra Pradesh State Commission for Scheduled Tribes Act, 2019 (Act No.30 of 2020) for limiting the tenure of the ST Commission for (2) two years instead of three (3) years.

The Bill seeks to give effect to the above decision.

**PEEDIKA RAJANNA DORA**
DEPUTY CHIEF MINISTER
TRIBAL WELFARE DEPARTMENT

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 authorize the Government to issue notification to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

**PEEDIKA RAJANNA DORA**
DEPUTY CHIEF MINISTER
TRIBAL WELFARE DEPARTMENT

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh State Commission for Scheduled Tribes (Amendment) Bill, 2023 after it is passed by both the Houses of Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PEEDIKA RAJANNA DORA**
DEPUTY CHIEF MINISTER
TRIBAL WELFARE DEPARTMENT

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2023, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2023లోని 22వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2019ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2019లోని 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లో "మూడు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు, ఒక విడతకు మాత్రమే రెండు సంవత్సరముల వరకు విస్తరించదగు" అను పదములను ఉంచవలెను మరియు "మరియు రెండవ విడతకు మాత్రమే పునర్ నియామకమునకు అర్హత కలిగివుండవలెను" అను పదములను తొలగించవలెను. 6వ పరిచ్ఛేదమునకు సవరణ. 2020లోని 30వ చట్టము.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసూచిత జనజాతుల యొక్క ప్రయోజనాలను పరిరక్షించుటకుగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2019 (2020లోని 30వ చట్టము) క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను ఏర్పాటు చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2019లోని 6వ పరిచ్ఛేదములోగల ప్రస్తుతమున్న ఉప-పరిచ్ఛేదము (1) ఛైర్మన్ లేదా సభ్యులు వారు పదవిని చేపట్టిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలపరిమితి వరకు లేదా అతడు/ఆమె 65 సంవత్సరముల వయస్సు వచ్చునంత వరకు ఏది ముందు అయితే అంత వరకు పదవిలో కొనసాగవలెనని నిబంధిస్తున్నది.

కమీషను ఛైర్మన్ లేదా సభ్యులుగా నియమించబడుటకుగాను సామర్థ్యము, నైతిక నిష్ఠత మరియు అనుసూచిత జనజాతులకు న్యాయం అందించడానికి నిస్వార్థమైన సేవ చేయడంలో విశిష్టమైన రికార్డును కలిగియున్న వ్యక్తులలో నుండి అనుసూచిత జనజాతులకు చెందిన మిక్కిలి ఎక్కువ మందికి సమాన అవకాశం కల్పించడానికి కమీషను యొక్క పదవీ కాలాన్ని తగ్గించాలని పలు ఎస్‌టి సంఘాలు/నాయకుల నుండి అనేకమైన విజ్ఞాపనలు అందాయి.

తదనుసారముగా, నిశితముగా పరిశీలించిన మీదట, ఎస్‌టి కమీషను యొక్క పదవీకాలాన్ని మూడు (3) సంవత్సరములకు బదులుగా రెండు (2) సంవత్సరములకు పరిమితం చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను చట్టము, 2019 (2020లోని 30వ చట్టము)ను తగు రీతిగా సవరించాలని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

పీడిక రాజన్న దొర
ఉప ముఖ్యమంత్రి
గిరిజన సంక్షేమ శాఖ

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను (సవరణ) బిల్లు, 2023లోని ఖండము 1(2) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు అధిసూచన జారీచేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

పీడిక రాజన్న దొర
ఉప ముఖ్యమంత్రి
గిరిజన సంక్షేమ శాఖ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత జనజాతుల కమీషను (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పీడిక రాజన్న దొర
ఉప ముఖ్యమంత్రి
గిరిజన సంక్షేమ శాఖ

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.